ABHINAVA ANDHRA PAPER
VISAKHAPATNAM CITY :: TUESDAY, 10th FEBRUARY, 2026

# 'ఆదిత్య' విద్యార్థికి కలెక్టర్ అభినందన



**విశాఖపట్నం(కలెక్టరేట్), అభినవ ఆంధ్ర:** న్యూఢిల్లీలోని రిపబ్లిక్ డే పరేడ్ లో ఉత్సాహంగా పాల్గొన్న నగరంలోని ఆదిత్య కళాశాల విద్యార్థిని కలెక్టర్ అభినందించారు. ఆదిత్య కళాశాలల డాబాగార్డెన్స్ శాఖకు చెందిన ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్ పి.జశ్వంత్ కు ఇటీవల జరిగిన రిపబ్లిక్ డే పెరేడ్ లో పాల్గొన్నారు. కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ సోమవారం జస్వంత్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎ.గణేష్ కుమార్, ఎన్.యస్.యస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ యస్.భాస్కరరావు పాల్గొన్నారు

# జాతీయ బాడీ లిఫ్టింగ్ పోటీలకు ఆదిత్య కాలేజీ విద్యార్థులు

**విశాఖ /న్యూస్ విజన్:** మార్చి 28 29 తేదీల్లో జలంధర్లో జరగనున్న 15వ జాతీయ బాడీ లిఫ్టింగ్ పోటీలకు ఆదిత్య కాలేజి విద్యార్థులు జి. విజయకుమార్, బి .రాజేష్ కుమార్ ఎంపికైనట్లు ఆంధ్ర బాడీలిఫ్టింగ్ సంఘుశీ అధ్యక్షుడు ఎస్.ఎస్. శివశంకర్ తెలిపారు . వీరిద్దరూ శ్రీకాకుళం వాస్తవ్యులు. డాబాగార్డెన్స్ లోని ఆదిత్య కాలేజీలో జి. విజయకుమార్ బీఎస్సీ కంప్యూటర్స్ మొదటి సంవత్సరం, బి. రాజేష్ కుమార్ బీకాం ఫస్ట్ ఇయర్ చదువుతున్నారు. విశాఖ నగరంలోని వాయుపుత్ర హెల్త్ క్లబ్ చీఫ్ కోచ్ కిలాని గణేష్ సారధ్యంలో మూడు నెలలుగా శిక్షణ పొందుతున్నారు..ఆంధ్రప్రదేశ్ నుంచి 14 మంది బాడీలిఫ్టర్స్ ఈ జాతీయ బాడీలిఫ్టింగ్ పోటీల్లో పాల్గొంటున్నారు. ఈ పోటీలకు జడ్జిగా కిలాని గణేష్ వ్యవహరించినున్నారని శివశంకర్ తెలిపారు.



జి. విజయకుమార్



బి.రాజేష్ కుమార్

శుక్రవారం 14 నవంబరు 2025
• విశాఖ ఉత్తరం • విశాఖ దక్షిణం
ఈనాడు
విశాఖపట్నం

# ఉత్తమ ప్రతిభకు అభినందనలు



జగదీష్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపల్ మూర్తి, తదితరులు

**జగదాంబకూడలి, న్యూస్‌టుడే :** ఇటీవల ఏయూలో నిర్వహించి బాక్సింగ్ పోటీల్లో డాబా గార్డెన్స్ ఆదిత్య డిగ్రీ కళాశాల బీకాం తృతీయ ఏడాది విద్యార్థి జి.జగదీష్ ఉత్తమ ప్రతిభ చూపాడు. 50-55 కిలోల విభాగంలో కాంస్య పతకం సొంతం చేసుకున్నాడు. గురువారం కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో జగదీష్‌ను ప్రిన్సిపల్ బి.సి.ఎస్.ఎన్.మూర్తి, ఉత్తరాంధ్ర రీజినల్ మేనేజర్ వి.రామకృష్ణారెడ్డి, వైస్ ప్రిన్సిపల్ ఎస్వీ బాబ్జీ, ఫిజికల్ డైరెక్టర్ బి.శ్రీనివాసరెడ్డి, హెచ్ఓడీ వి.నూకరాజు తదితరులు అభినందించారు.




**ROBOFEST 2K25 RUNNERS @ KAKINADA**




**CLEANLINESS AWARENESS DRIVE 2026**
**CYCLING COMPETITION WINNERS**

ABN ఆంధ్రజ్యోతి

# డిగ్రీ ఫలితాల్లో 'ఆదిత్య'కు ర్యాంకుల పంట

విశాఖపట్నం(మహారాణిపేట), మే 27(ఆంధ్రజ్యోతి): డిగ్రీ పరీక్షల్లో తమ విద్యార్థులు చక్కని ఫలితాలు సాధించారని విశాఖపట్నంలోని ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాల కార్యదర్శి డాక్టర్ సుగుణారెడ్డి తెలిపారు. కళాశాల ఆవరణలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇటీవల విడుదల చేసిన ఫలితాల్లో తొలి మూడు ర్యాంకులతో పాటు మొత్తం 12 ర్యాంకులను తమ కళాశాల విద్యార్థులే కైవసం చేసుకున్నారన్నారు. బీసీఏ విభాగం నుంచి దున్నా ధనలక్ష్మి, ఆమ్‌జూర్ పావని, పెనుమత్స కాంతిశ్రీ ప్రథమ, ద్వితీయ, బోడుపు శిరీష తృతీయ ర్యాంకులు సాధించినట్టు చెప్పారు. అలాగే బీబీఏలో మూడు ర్యాంకులు, బీఎస్సీలో రెండు ర్యాంకులు, బీకాంలో రెండు ర్యాంకులు తమ విద్యార్థులు సాధించినట్టు వివరించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఇ.ఎన్.ధనంజయరావు ప్రత్యేక అభినందనలు తెలిపారన్నారు. 2024-25 సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా తమ విద్యార్థులు 15 వేల మందికిపైగా క్యాంపస్ ప్లేస్‌మెంట్లు సాధించారన్నారు. విశాఖలో ఆదిత్య కళాశాల ద్వారా ఐదు వేల మంది ఉద్యోగావకాశాలను పొందినట్టు తెలిపారు. విద్యార్థులు డిగ్రీ పట్టాతో పాటు జాబ్ ఆఫర్ లెటర్ సైతం తీసుకువెళుతూ తల్లిదండ్రుల కళ్లలో ఆనందాన్ని నింపుతున్నారన్నారు. ఈ సమావేశంలో రీజనల్ మేనేజర్ రామకృష్ణారెడ్డి, ప్రిన్సిపాల్ ప్రదీప్‌కుమార్, అధ్యాపకులు కె.కుమార్, మురళీమోహన్, అలీ, కిషోర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



ర్యాంకులు సాధించిన విద్యార్థులతో కళాశాల కార్యదర్శి డాక్టర్ సుగుణారెడ్డి, ప్రిన్సిపాల్ ప్రదీప్‌కుమార్, అధ్యాపకులు

ఈనాడు
epaper.eenadu.net

# డిగ్రీ ఫలితాల్లో విద్యార్థుల సత్తా

కార్పొరేషన్, న్యూస్‌టుడే : ఏయూ డిగ్రీ ఫలితాల్లో నగరంలోని ఆదిత్య కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపారని కార్యదర్శి సుగుణా రెడ్డి తెలిపారు. మంగళవారం రామ్‌నగర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. బీసీఏ విభాగంలో డి.ధనలక్ష్మి, ఏ.పావని, పి.ఖ్యాతిశ్రీ, బి.శిరీష, జి.రిఫిక, బీబీఏ విభాగంలో కె.మహిత, వి.మౌనిక, జి.వెంకటసాయి కీర్తి, బీఎస్సీలో ఎం.యమున, ఎస్. మోనిక విశాల్, బీకాంలో పి.పల్లవి, హరిప్రియ ప్రతిభ చూపారన్నారు. అనంతరం విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: పైడా మహిళా కళాశాలలో విద్యార్థులు ప్రతిభ చూపారని ప్రిన్సిపల్ డాక్టర్ సరోజ్ తెలిపారు. తమ కళాశాలలో బీఎస్సీ విద్యార్థులు ఎస్.రుచిత, కె.నిఖిత, ఎం.గౌతమి, బీకాంలో శిరీష ఉత్తమ ఫలితాలు సాధించారన్నారు. ప్రతిభ చూపిన వారిని విద్యాసంస్థల అధినేత పైడా కృష్ణ ప్రసాద్, ప్రిన్సిపల్, ఇతర అధ్యాపకులు అభినందించారు.



రామ్‌నగర్ ఆదిత్య కళాశాలలో..




పైడా మహిళా కళాశాలలో..

Date : 28/05/2025 EditionName : ANDHRA PRADESH( VISAKHAPATNAM ) PageNo :

సాక్షి

# విద్యార్థుల ఉన్నతే లక్ష్యం

డాబాగార్డెన్స్: తమ కళాశాలల పిల్లలు చదువు పూర్తయి కళాశాల వదిలి వెళ్తున్నప్పుడు డిగ్రీతో పాటు ఓ కంపెనీలో ఉద్యోగం పొందిన సర్టిఫికెట్‌తో వెళ్లాలన్నదే ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్. శేషారెడ్డి లక్ష్యమని ఆ కళాశాలల సెక్రటరీ డాక్టర్ ఎన్. సుగుణారెడ్డి తెలిపారు. ఏయూ డిగ్రీ ఫలితాల్లో ఆదిత్య కళాశాల విద్యార్థులు పలు ర్యాంకులు సాధించిన విషయమై మంగళవారం రామ్‌నగర్ ఆదిత్య క్యాంపస్‌లో అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఆమె అభినందించారు. అనంతరం సుగుణారెడ్డి మాట్లాడుతూ ఏయూ పరిధిలో 190 కళాశాలలకు సంబంధించి ప్రకటించిన 20 ర్యాంకుల్లో 12 ర్యాంకులు ఆదిత్య విద్యార్థులే సాధించడం గర్వకారణంగా ఉందన్నారు. ప్రకటించిన డిగ్రీ కోర్సు వివిధ విభాగాల్లో 1,2,3 ర్యాంక్‌లతో పాటు మొత్తం 12 ర్యాంకులు ఆదిత్య డిగ్రీ విద్యార్థులే కైవసం చేసుకున్నారని ఆమె పేర్కొన్నారు. 2024-25లో ఇప్పటి వరకు 15120 క్యాంపస్ ప్లేస్‌మెంట్లు కైవసం చేసుకోవడమే కాక విద్యా ప్రమాణాల్లో కూడా మొదటి స్థానంలో నిలిచినందుకు ప్రిన్సిపాల్, అధ్యాపకులను ఆమె అభినందించారు.



ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న సెక్రటరీ సుగుణారెడ్డి

ABHINAVA ANDHRA PAPER
*VISAKHAPATNAM CITY ::*

డిసెంబరు 13, 2025

# 94 మంది 'ఆదిత్య' విద్యార్థుల రక్తదానం

**దాతలను అభినందించిన విద్యా సంస్థల ప్రతినిధులు**







**విశాఖపట్నం(జగదాంబ), అభినవ ఆంధ్ర:** స్థానిక ఆదిత్య డిగ్రీ, పి.జి. కళాశాల, డాబాగార్డెన్స్ శాఖలో 'యూనివర్సల్ ఎ హెల్త్ కవరేజ్ డే ' పురస్కరించుకొని శుక్రవారం లయన్స్ క్లబ్, విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఆదిత్య విద్యాసంస్థల ఉత్తరాంధ్ర/రీజనల్ మేనేజర్ పి.రామకృష్ణారెడ్డి, ప్రిన్సిపాల్ ఎ. గణేష్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ ఎస్.వి. బాల్జి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎన్.ఎస్.ఎస్.వాలంటీర్లు విద్యార్థినివిద్యార్థులు మొత్తం 94 మంది రక్తదానం చేశారు. సేవా కార్యక్రమంలో పాల్గొన్నా విద్యార్థినివిద్యార్థులను, ఎన్.ఎస్.ఎస్.వాలంటీర్లను, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎస్. భాస్కరరావు, అసిస్టెంట్ పీవో ఎ.వినోదకుమార్ లను ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ ఎన్.శేషారెడ్డి, సెక్రటరీ డాక్టర్ ఎన్.సుగుణారెడ్డి, అకడమిక్ డైరక్టర్ డాక్టర్ బి.ఇ.వి.ఎల్. నాయుడు అభినందించారు.

# NEWS VISION
**VISAKHAPATNAM CITY :: FRIDAY, 12th DEC -2025**





## ఆదిత్యలో మెగా రక్తదాన శిబిరం

**విశాఖ సిటీ, న్యూస్ విజన్ :** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాబా గార్డెన్స్ లోని ఆదిత్య డిగ్రీ అండ్ పీజీ కాలేజీలో యూనివర్సల్ హెల్త్ కవరేజ్ డే సందర్భంగా శుక్రవారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఉత్తరాంధ్ర రీజినల్ మేనేజర్ పి. రామకృష్ణారెడ్డి, ప్రిన్సిపాల్ ఏ. గణేష్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ ఎస్.వి బాబ్జి శిబిరాన్ని ప్రారంభించారు. సుమారు 100 మంది విద్యార్థిని విద్యార్థులు రక్తదానం చేశారు. ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ఎస్. భాస్కరరావు, ఏపిఓ ఏ. వినోద్ కుమార్‌లను కాలేజీ యాజమాన్యం అభినందించింది.




**NSS volunteers participated in BIS Walkathan at RK Beach on 15-10-25**
**Chief Guest Commissioner of Police, Visakhapatnam.**